కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 15, అక్టోబర్ 2024 | 16 పేజీలు

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీలు తీయించి గదిలో ఉన్న ఈవీఎం వీవీ ప్యాట్లను పరిశీలించారు.

# రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**రాజన్నకు బంగారు తాపడం, వెండి పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వేములవాడ, ప్రభాతవార్త: రాజన్న ఆలయానికి బంగారు తాపడం, వెండి పల్లకీలు, ఉత్సవమూర్తులను తయారు చేయిస్తామని మంత్రి కొండా సురేఖ అన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో పర్యటించిన మంత్రి కొండా సురేఖకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్ప గుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు.

2వ పేజీలో...





# చల్లబడ్డ పల్లె పోరు

- బీసీ కుల గణన జీవో జారీ
- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం
- పల్లె పోరుకు మరింత సమయం
- ఈ ఏడాది డిసెంబర్ వరకు కొనసాగుతున్న కుల గణన
- రిజర్వేషన్లు ఖరారు అయ్యాక జరగనున్న ఎన్నికలు

2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త, : గ్రామపంచాయతీ ఎన్నికలు నవంబర్, డిసెంబర్లో జరుగుతాయని వివిధ రాజకీయ పక్షాలు హడావుడి చేశాయి. ప్రభుత్వం కూడా ఎన్నికలను నిర్వహించేందుకు సుముఖంగానే ఉంది. రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్నికల ముందు బీసీలకు కుల గణన నిర్వహిస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చింది.

# డిసెంబర్ వరకు ఎన్‌సిడి స్క్రీనింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డిసెంబర్ వరకు ఎన్‌సిడి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎన్‌సిడి స్క్రీనింగ్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

2లో...



# ఇద్దరు అటవీశాఖ అధికారులు సస్పెండ్



- మరో ఇద్దరు ఒప్పంద ఉద్యోగుల తొలగింపు
- అటవీశాఖ అధికారులు దావతే కారణం
- విచారణ చేసి వాస్తవమని తేలడంతో ఉద్యోగులపై చర్యలు తీసుకున్న ఉన్నత అధికారులు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో రవి ప్రసాద్ సోమవారం తెలిపారు.





# రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

మొదటి పేజి తరువాయి...

అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేవారు. మనవడి పుట్టి వెంట్రుకల కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజన్న దేవాలయ అభివృద్ధిపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలోనే రాజన్న దేవాలయ అభివృద్ధిపై సిఎం స్థాయిలో అత్యున్నత సమావేశం జరుగుతుందని, శాస్త్రాల ప్రకారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని రకాల వసతులను కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా





చర్యలు తీసుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నారని అన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, యాదాద్రి ఆలయానికి 63 కేజీలతో బంగారంతో తాపడం ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయం వద్ద 65 కేజీల బంగారం, 5వేల కిలోల వెండి అందుబాటులో ఉందని, వీటిని ఉపయోగించుకొని వేములవాడ ఆలయానికి సైతం బంగారు తాపడం, వెండితో పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు రూపొందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి బద్ది పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహేష్, ఆర్‌డిఓ రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# చల్లబడ్డ పల్లెపోరు

మొదటి పేజి తరువాయి...

ఆ తర్వాత వివిధ పార్టీలలోని బీసీలు కుల గణన జరిగిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి వినతి పత్రాలను కూడా అందజేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన చేపట్టారు. అన్ని పార్టీలలోనే బీసీలంతా ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించారు. కుల గణన చేయకపోతే తమ సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపిస్తామని బీసీ నేతలు సవాల్ విసిరారు. రాష్ట్ర జనాభాలో 50% పైగా బీసీలు ఉన్నప్పటికి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సందర్భం ప్రకారం తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని బీసీలు డంకా భజాయించి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి బీసీల ఐక్యతను చాటారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ పార్టీల బీసీలు ఒక్క తాటిపైకి వచ్చి బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు ప్రభుత్వము బీసీ కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉద్దేశంతో జీవో 13ను విడుదల చేశారు. బీసీల సామాజిక రాజకీయ ఆర్థిక సర్వే నిమిత్తం ఈ జీవోను ప్రభుత్వము విడుదల చేసింది. దీంతో పల్లెల్లో నెలకొన్న ఎన్నికల హడావుడి ఒక్కసారిగా చల్లబడింది. సర్వే పూర్తి కావటానికి రెండు నెలలు పైచిలుకు పట్టే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కూడా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే పరిస్థితి కనిపించడం లేదు. డిసెంబర్ నాటికి కుల గణన పూర్తి చేసి వచ్చే జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పల్లెల్లో ఎన్నికల హడావుడి తగ్గింది. రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించగా బీసిలు మాత్రం కులగనన చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టడంతో సమస్య మొదటికి వచ్చింది. బీసీలు గత కొంతకాలంగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకోక తప్పలేదు. ఓటర్ల జాబితాలను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయితీల పదవీ కాలము ఈ ఏడాది జనవరి 31న ముగిసింది. ఫిబ్రవరి 2న ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయితీలు 9 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామాలన్నీ సమస్యలతో సతమతమవుతున్నాయి. నిధుల కొరతతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో పనులు చేపట్టలేక పంచాయితీ కార్యదర్శులు సెలవులు పెట్టుకుని వెళ్తున్నారు. నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారింది. మరో మూడు మాసాలు ప్రత్యేక అధికారుల పాలనలోని గ్రామ పంచాయితీలు కొనసాగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. డిసెంబర్ నెలాఖరు నాటికి బిసి కులగనన సర్వే పూర్తిచేసి ఆ తర్వాత రిజర్వేషన్లను ప్రకటించి ప్రభుత్వము గ్రామ పంచాయితీల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్దమవుతోంది. బీసీలతో వ్యతిరేకత తెచ్చుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టపోతామని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వము కుల గణనకు సిగ్నల్ ఇచ్చింది. లేకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దెబ్బతినే అవకాశం ఉంది. ఈ లోపు ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలు శాసనసభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకు అహర్నిశలు శ్రమించారు. కనీసం స్థానిక సంస్థల్లో నైనా తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలంటే కుల గణన జరిపించాల్సిందేనని పట్టుబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించారు. ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేసి గెలుపొంది బీసీల శక్తి ఏమిటో నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వచ్చే జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వరుస ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు జరగడంలేదు. ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తుంది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందరికీ వర్తించటం లేదు. అర్హులకు కూడా అందని పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నేటికీ ప్రారంభించలేదు. గ్రామాల్లో ప్రజలు ఇళ్లకోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితులను గమనిస్తున్న ప్రభుత్వం పథకాలను అమలు చేసి ప్రజల్లోకి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకొవాలని కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ప్రయత్నిస్తుంది. గ్రామ పంచాయితీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఓటర్ల జాబితాలను కూడా జరిగింది. రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయంతో ఎన్నికలకు మరింత సమయం పట్టనుంది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబడింది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబదింది. కొంతకాలంగా ఎక్కడ చూసిన గ్రామపంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పక్షాల నాయకులు చర్చించుకున్నారు. నలుగురు చేరినచోట ఎన్నికలపై చర్చ జరిగింది. బీసీ కులగననకు ప్రభుత్వము జీవో జారీ చేయడంతో ఒక్కసారిగా పల్లె సీమల్లో రాజకీయ వేడి సద్దుమణిగింది.

## డిసెంబర్ వరకు ఎన్‌సిడి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ

మొదటి పేజి తరువాయి...



సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎన్‌సిడి స్క్రీనింగ్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌సిడి, స్క్రీనింగ్ ప్రక్రియ సమర్ధవంతంగా డిసెంబర్ వరకు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి రెండు రోజులలో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పాలేటివ్ కేర్ సంబంధించి అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకొని వాటిని మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఇద్దరు అటవీశాఖ అధికారులు సస్పెండ్

మొదటి పేజి తరువాయి...



డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయ ఆవరణలో ఈనెల 11న అటవిశాఖ అధికారులు మందు మాంసంతో దావత్ నిర్వహించుకున్నారు. ఈ దావత్‌లో అటవి శాఖ ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ దావత్ కట్ట మిషన్ల నిర్వాహకులు ఇచ్చినట్లు సమాచారం. ఈ దావత్ విషయం ఉన్నత అధికారులకు తెలియడంతో విచారణ చేపట్టగా వాస్తవమే అని తేలింది. దీంతో డిప్యూటీ రేంజ్ అరుణ్ కుమార్ కొండగట్టు బీట్ ఆఫీసర్ సాయిరాం లను సస్పెండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ పనిచేస్తున్న టెక్నిషియన్ లక్ష్మణ్ వాచ్‌మెన్ రెహమాన్‌ను విధుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ దావత్‌లో మరొ కొంత మంది ఉద్యోగులు కట్ట మిషన్ల నిర్వాహకులు పాల్గొన్నట్లు సమాచారం. ఇంకెంత మంది ఉద్యోగులు పాల్గొన్నారు అనే విషయమై సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజి తరువాయి...

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీలు తీయించి గదిలో ఉన్న ఈవీఎం వీవీ ప్యాట్లను పరిశీలించారు. అనంతరం సీలు వేయించి పలు సూచనలు చేశారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద నిధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, రాజకీయ పార్టీల నయకులు మడుపు మోహన్ చారి(కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్(బిఆర్ఎస్), నాంపల్లి శ్రీనివాస్(బిజెపి), వాసుదేవరెడ్డి(సిపిఐ), కళ్యాణపు ఆగయ్య(టిడిపి), సిరిసిల్ల అంజయ్య(బీఎస్పీ) పాల్గొన్నారు.



# జమ్మికుంట నుండి దుర్గామాత ఆశీస్సులతో విజయవాడకు పాదయాత్ర

జమ్మికుంట, ప్రభాత వార్త:



దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత ఆశీస్సులతో మాల ధరించి 11 రోజులు ఉపవాస దీక్షలు చేసి మాల విరమణ కోసం సోమవారం జమ్మికుంట నుండి విజయవాడ కు ముగ్గురు యువకులు పాదయాత్ర గా బయలుదేరారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన మారుతి రెడ్డి, ప్రశాంత్, మహేష్ అనే యువకులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత మాల ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ మాల విరమణ కోసం సోమవారం జమ్మికుంట నుండి విజయవాడకు సుమారు 270 కిలోమీటర్లు కాలినడకన బయలుదేరారు. ఈ సందర్భంగా యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... నేటి యువత భక్తితో అమ్మవారిని పూజించి కాలినడకన విజయవాడకు బయలుదేరడం వారికి ఆ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని, వారి ప్రయాణం సజావుగా సాగాలని కోరుకుంటూ వారిని సాగనంపారు. ఈ కార్యక్రమంలో యువ శక్తి యూత్ సభ్యులు అయితు శ్రీనివాస్, సోనియా, సమత, మల్లిఖార్జున్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ముంపు గ్రామంలో ఆర్ అండ్ ఆర్ సర్వే

## - లబ్ధిదారుల్లో మళ్ళీ చిగురిస్తున్న ఆశలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లో మంగళవారం నుండి స్టూడెంట్ ప్యాకేజ్ కు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ సర్వేకు అధికారులు శ్రీకారం చుట్టానున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చాలా సంవత్సరాల తర్వాత మళ్ళీ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేయడంతో లబ్ధిదారుల్లో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 జనవరి ఒకటవ తారీకు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు స్టూడెంట్ ప్యాకేజీ కింద రెండు లక్షల రూపాయలు ఇచ్చేందుకు జీవో ఇవ్వడం జరిగింది. అయితే 2018 లో పంచాయతీ పాలకవర్గాలు అధికారంలోకి రావడంతో సర్వే ప్రారంభించారు. ప్రాజెక్ట్ ముంపు గ్రామాలైన కుక్కల గూడూరు, వేమనూర్, ఎల్లంపల్లి, పోటియ్యాల, మద్దిరాల మూరుమూరు గ్రామాల్లో మంగళవారం నుండి సర్వే ప్రారంభించనున్నారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల ప్యాకేజీలు అందించనున్నారు. గతంలో ఇదే తరహా సర్వే జరిపి అర్హులైన జాబితాను ఆర్డీవో కార్యాలయాలకు అందజేశారు. మళ్ళీ సర్వేకు అధికారులు శ్రీకారం చుట్టడంతో లబ్ధిదారుల్లో చిగురిస్తున్న ఆశలకు తోడు ఆందోళన కూడా వ్యక్తం అవుతుంది.

# ఎల్ఐసి ఏజెంట్ల శాంతియుత ధర్నా

జమ్మికుంట, ప్రభాత వార్త:




ఆల్ ఇండియా లియాఫీ – 1964 పిలుపు మేరకు ఆఫీస్ పనులకు, పాలసీదారుల సేవలకు ఆటంకం కలగకుండా జమ్మికుంట ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి రెండు గంటల వరకు ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి శాంతియుత ధర్నా చేపట్టారు. 1.10.24 నుండి ప్రవేశపెట్టిన కొత్త పాలసీలకు పూర్వం ఇచ్చే కమీషన్ కొనసాగించాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, లక్ష ఎస్ఏ పాలసీలను పునరుద్ధరించాలని, పాలసీ లపై ప్రీమియం తగ్గించాలని, ఈ డిమాండ్ల పై ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు ఎగ్గేటి కుమారస్వామి, కొండ తిరుపతి, దేవాల్ రెడ్డి, రాంబాబు, సంపత్ కుమార్, మల్లీశ్వరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవాడ శ్రీ దుర్గామాత కమిటీ ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం కొత్తవాడలోని శ్రీ దుర్గామాత నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడు కాటం తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ వడ్డే మహేష్, ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, జాయింట్ సెక్రటరీ గంధసిరి నరేష్, డైరెక్టర్స్ పసుల శివ, వెల్ది లక్ష్మినారాయణ, కాటం ఆకాష్, నాసాని సాంబయ్య, అల్లం రాజు, బత్తుల నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తవాడలో శ్రీ దుర్గామాతను గత ఏడు సంవత్సరముల నుండి స్థాపించడం జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల పాటు తన తొమ్మిది అవతారాలలో దుర్గామాత శాంతి, సౌభాగ్యాలతో ప్రజలను అనుగ్రహిస్తుందని అధ్యక్షుడు కాటం తిరుపతి తెలిపారు. తనకు సహకరించిన కమిటి సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువకుని ఆత్మహత్య

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వే బ్రిడ్జి సమీపంలో అహ్మద్ అప్సర్ షేక్ (23) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం నీల గ్రామానికి చెందిన అప్సర్ షేక్ అనే యువకుడు కొంతకాలంగా మానసిక ఆరోగ్యం సరిగా లేక బాధపడుతున్నాడు. ఈ నెల 14న కోరుట్లలోని తన నానమ్మ ఇంటికి వచ్చి మానసిక ఆరోగ్యం బాగుపడలేనని మనోవేదనతో జీవితంపై విరక్తి చెంది కల్లూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని తండ్రి షేక్ ముక్తార్ షేక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ వెన్నెల గార్డెన్ దగ్గర ఎదురెదురుగా ఒకే గ్రామానికి చెందిన వ్యక్తుల బైకులు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పడం జరిగింది.గొల్లపల్లికి చెందిన పడాల గంగన్న (40),బండె మధు(21) వ్యక్తులుగా గుర్తించారు.బెండే మధు పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# అంకితభావంతో విదులు నిర్వర్తించాలి

నెల్లికుదురు,అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యుత్ సంబంధిత విదులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని నెల్లికుదురు సెక్షన్ విద్యుత్ ఏఈ సిందూ సిబ్బందికి సూచించారు.సోమవారం మండలంలోని వివిద గ్రామాలకు నూతన జె లింగారెడ్డి లైన్ ఇన్స్పెక్టర్గా,మంగిలాల్,బైరపాక వెంకన్నలు లైన్‌మెన్లుగా విధుల్లో చేరగా వారికి సంబందిత పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ..327 డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె పాష,ధరావత్ సికిందర్,పి నాగరాజు,కార్యనిర్వాహణ కార్యదర్శి పసుపులేటి మధు,సునీల్,జాంగిర్ పాష,బంధు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్య కారణాలతో యువకుని ఆత్మహత్య

పెగడపల్లి అక్టోబర్ 14, ప్రభాతవార్త :



మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన బండి తిరుపతి (43) అనే యువకుడు సోమవారం ఉదయం మామిడితోటలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. గత కొన్నెల్లుగా మొకాళ్ల నొప్పులు, యూరిక్ యాసిడ్ సమస్యలతో బాధపడుతూ చికిత్స తీసుకున్న నయం కాక పోవటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

పెగడపల్లి అక్టోబర్ 14, ప్రభాతవార్త :

మండలంలోని మ్యాకవెంకయ్యపల్లి గ్రామ శివారులో పెగడపల్లి నుండి కరీంనగర్ వెళ్లే రోడ్డుపై ఉన్న బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామడుగు మండలం గోపాల్‌రావుపేట చెందిన అలువాల విష్ణు అతని భార్య రమ్యకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. పెగడపల్లిలో బుక్‌స్టాల్ నడుపుతూ జీవించే ఆ కుటుంబం పండగకు తమ గ్రామానికి వెళ్లి తిరిగి తన మోటర్ సైకిల్‌పై పెగడపల్లి వస్తుండగా మ్యాకవెంకయ్యపల్లి శివారులో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మోటర్ సైకిల్‌పై ఉన్న రమ్య, విష్ణు క్రింద పడగా తీవ్రగాయాలు కావటంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. రమ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## చెక్ పోస్ట్ వద్ద పోలీసుల స్పెషల్ డ్రైవ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ స్టేజ్ వద్ద ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ అని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..... వాహనాలకు సరైనా ధృశ పత్రాలు ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినచో జరిమానాతో పాటు కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ రమేష్, హోంగార్డ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పలు పథకాల పై సమీక్షించిన జడ్‌పి సీఈవో

పాలకుర్తి, ప్రభాత వార్త:

జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు అభివృద్ధి తో పాటు ఇతర పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ కమీటీల ఏర్పాటు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ ట్రేడ్ పునరుద్ధరణ పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శశికళ, ఎంపి సుదర్శన్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.9 రోజుల పాటు భక్తులు భక్తిశ్రద్దలతో వివిధ రూపాలలో పూజలు నిర్వహించగా పూజలందుకున్న దుర్గామాత చివరిరోజు నిమజ్జన శోభాయాత్రను నిర్వాహకులు అంగరంగ వైభవంగా పలు వీధుల గుండా ఊరేగిస్తూ డిజె చప్పుల్లతో నృత్యాలతో అమ్మ భవాని శరణు భవాని అంటూ భక్తి పరవసమైన గనలతో ఆనందంగా ఊరేగించి గంగమ్మ ఒడిలో కోలహాల మద్య తెప్పే పైన అమర్చి గంగమ్మ నది సంద్రంలో ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో భవానీ స్వాములు,యువకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.న్నట్లు తెలిసింది.

## జగిత్యాలలో పలు హోటల్ తనిఖీలు

### - గణేష్ భవన్ ఉడిపి హోటల్ సీజ్ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సోమవారం పలు హోటల్స్ తనిఖీ చేశారు.పట్టణంలోని గణేష్‌భవన్ ఉడిపి హోటల్‌లో ఆదివారం ఇడ్లిలో జెర్రి రాగా ఓ మహిళా ఆందోళన చేసి అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో సోమవారం ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు.నిబంధనల మేరకు నిర్వహణ లేకపోవడంతో హోటల్‌ను సీజ్ చేశారు.అనంతరం పట్టణంలోని పలు హోటల్‌లు తనిఖీ చేసినట్లు సమాచారం.

## భీమారం మండలంలో చివరి రోజు సద్దుల బతుకమ్మ ముగింపు సంబరాలు

భీమారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.భీమారం మండలంలో కొన్ని గ్రామాల్లో దసరా తరువాత బతుకమ్మ పండుగను జరుపుకునే ఆనవాయితీగా వస్తోంది.అలాగే ఈ ఏడాది కూడా 9 రోజుల పాటు వివిధ రూపాలలో బతుకమ్మను ఆరాధించి పూజించి చివరి రోజున సద్దుల బతుకమ్మ పాటలు పాడుతూ,ఆడుతూ దగ్గర్లో గల చెరువులు కుంటలలో కాలువలలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.అనంతరం సత్తుపిండిని ఒకరికొకరు ఫలహారంగా పెడుతూ సంతోషంగా నోరు తీపి చేసుకున్నారు.పోయిరా బతుకమ్మ మళ్లీ రా బతుకమ్మ అంటూ బతుకమ్మకు వీడ్కోలు పలికారు.గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు,యువత,మహిళలు, పెద్దలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో విలీన గ్రామమైన యెకీన్‌పూర్‌లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఎంతో భక్తిశ్రద్ధతో తీరొక్క పూలు సేకరించి అందంగా బతుకమ్మలను ముస్తాబు చేసి పసుపుతో చేసిన గౌరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో యువతులు, మహిళలు ఒక్క చోట చేరి బతుకమ్మ పాటలు పడుతూ ఆనందంగా గడిపారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు గ్రామ శివారులో మున్సిపల్, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## టీయూ ఫోరం పార్లమెంట్ కన్వీనర్‌గా నక్క గంగాధర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన నక్క గంగాధర్(కెసిఆర్)ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిజాంబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.గంగాధర్ తెరాసా ఉద్యమపార్టీగా అవతరించిన నాటి నుండి నేటి వరకు తెరాసలో కొనసాగుతూ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. 2004లో గాంధీనగర్ వార్డు నంబర్ 30లో తెరాస నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.తెరాస పార్టీ పట్టణ దళిత విభాగం పట్టణ అధ్యక్షులుగా తెరాస జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేశారు.ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ గంగాదర్‌ను ఉద్యమకారుల ఫోరం నిజాంబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా నియమించారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల న్యాయ బద్దమైన హక్కుల సాధనకు తనవంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.నాపై నమ్మకంతో నన్ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్‌కు,నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగెల రవీంధర్‌రెడ్డికి,ఉద్యమ నాయకులు చింతల గంగాధర్,వడాల శ్రీనివాస్,నాచుపల్లి రెడ్డి,తన్నీరు సత్యం రావు,తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## జాబితాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో బతుకమ్మ అందంగా తయారు చేశారు. మహిళలు యువతులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి ప్రధాన కూడళ్ల వద్ద పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.రజక సంఘం మహిళలు 11 అడుగుల బతుకమ్మ తయారుచేసి ఊరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గ్రామ శివారులో గల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేసి వారు తయారుచేసిన పిండి వంటలను ఒకరొనొకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,యువతులు,చిన్నారులు ఆయా కుల సంఘాల పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## వైద్యులను పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మీ, డాక్టర్ రవికిరణ్‌ల తండ్రి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతుని ఇంటికి వెళ్లి వైదు ్యలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ తదితరులునా ్నరు.

## అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని వల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక (గ్రంథాలయం)ను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులైన సంపతి రాజ్‌కుమార్, గౌరి అనుప్రియ, దొడ్డి రవీనా, సందెల గణేష్‌లు ప్రారంభించారు. దాతల సహకారంతో మన ఊరు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ లైబ్రరీ అన్ని రకాల పుస్తకాలతో అందుబాటులోకి రావడంతో రాబోయే రోజుల్లో మరింత మంది ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తోడ్పడుతుందన్నారు. అనంతరం పలు రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారిని, గ్రంథాలయ నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఆనంద్, మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత, మాజీ ఎంపీటీసీ నాయిని మమతరవి, కార్యదర్శి ప్రవీణ్, యూత్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త



సీడీఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో గల 15వీధి కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు తరలించినట్లు మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనాల వెంట పడడం, బాటసారులపై దాడులు చేసి గాయపరచడంతో ప్రజల సౌకర్యార్థం ఇట్టి కుక్కలను పట్టుకొని సెంటర్‌కు తరలించినట్లు తెలిపారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం నిరంతరం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ నర్సింహులుతో పాటు డైరెక్టర్లను మార్కెటింగ్ జిల్లా అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశానికి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం విక్రయించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలన విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నూతన పాలకవర్గాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 160 మందికి కంటి పరీక్షలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం స్థానిక టౌన్ హాల్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తాటిపాముల వినోద్‌కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న స్ఫూర్తితో లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ డాక్టర్ మోర సుమన్, డాక్టర్ తాటిపాముల సురేష్‌కుమార్, డాక్టర్ అంకం లక్ష్మణ్, డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరంలో రేకుర్తి కంటి ఆసుపత్రి హాస్పిటల్ నుంచి వచ్చిన డాక్టర్ల బృందం సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించగా దానిలో ఆపరేషన్ అవసరమున్న 84 మందిని ఎంపిక చేసి తొలి విడతగా 40 మందిని ఆపరేషన్ల కొరకై రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లగా మిగితా వారిని రెండో విడతగా ఉచిత రవాణా సౌకర్యంతో పంపడం జరుగుతుందని తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా అనేక రకాల కంటికి సంబంధించిన పరీక్షలు, చికిత్సలు, నేత్రదానం, కాంపిటీషన్ ప్రోగ్రామ్స్, అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తదితర కార్యక్రమాలు జగిత్యాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ఎన్ గుంటుక చంద్రప్రకాష్ హాజరుకాగా చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి



గంగాధర్, జిఎస్టీ కో ఆర్డినేటర్ ఐల్నేని వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ మానపురి శ్రీనివాస్, అనుమల్ల విలాస్, సభ్యులు కట్ల శ్రీనివాస్, సామల శ్రీహరి, దోవతి దేవదాస్, ముల్క గంగాధర్, లక్ష్మినారాయణగౌడ్, వడ్లగడ్డ గోపి, మర్రిపల్లి శ్రీనివాస్, మేనేని ప్రభాకర్‌రావు, రావు, ఎస్‌రాజేశ్వరరావు, తదితరులుపాల్గొన్నారు.

# ఎంఎ అక్బర్ సేవలు గర్వదాయకం

**-అభినందనలతో ప్రశంసా పత్రం అందజేసిన విడిసి**

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్‌ను శభాష్ అక్బర్ సాబ్ అంటూ గ్రామ అభివృద్ధి కమిటీ కొనియాడారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం అభినందనలతో కూడిన ప్రశంసా పత్రం అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా పంచాయతీ కార్యదర్శిగా అక్బర్ గ్రామ ప్రజలకు ఉద్యోగ రీత్యా చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామ పంచాయతీలో తగిన బడ్జెట్ లేకున్నా ప్రజల సహకారంతో బతుకమ్మ దసరా పండుగల ఉత్సవాలకు ఆయన చేసిన గొప్ప ఏర్పాట్లను, సౌకర్యాలను అందించిన సేవలను స్వయంగా అక్బర్ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజల్లో, ఉత్సవాల్లో కూడా పాల్గొన్న విధానాన్ని సమయ స్ఫూర్తితో వ్యవహరించిన తీరును వివరించారు. కుల మతాలకు అతీతంగా పంచాయతీ కార్యదర్శి అక్బర్ చేసిన సేవలను గ్రామ ప్రజలంతా గుర్తించి ముక్తకంఠంతో కొనియాడుతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రశంసలు, పురస్కారాలు, అవార్డులు పదోన్నతులు ఇంకా ఎన్నెన్నో అక్బర్ సాబ్ పొందాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క



చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్‌చైర్మన్ పెద్దననేని రాగన్న, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేంధర్, సాంస్కృతిక కార్యదర్శి డా. నక్క రాజు, సహాయ కార్యదర్శి కల్లెం నగేష్, కాశెట్టి మహేష్, మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి, దసర్తి పోచన్న, గంజి జగన్, అక్కల రాజేష్, నక్క సాయి, జంగ రవి, జంగ రమేష్, జంగ మల్లేశం, వడ్ల రమేష్, కేతి మల్లయ్య, ఇస్త్రీ పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా జోగిరెడ్డి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన ఏనుగు జోగి రెడ్డిని గతంలో ధర్మపురి మండల పాలకవర్గ డైరెక్టర్‌గా నియమించగా ఘనంగా ప్రమాణ స్వీకారం గావించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ ధర్మపురి మార్కెట్ ఉన్నతికి కృషి చేస్తానని బీర్‌పూర్ మండల రైతులకు సంబంధించి తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆయిల్ ఫాం సాగుపై ఆసక్తి చూపుతున్న రైతులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో రైతులు ఆయిల్ ఫాం సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ప్రోత్సాహకం అందించడంతో రైతుల ఆసక్తి చూపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 2020 నుంచి 32580 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 1660 మంది రైతులు 4114 ఎకరాల్లో మొక్కలు నాటారు. పైగా అందు లోనే అంతర పంటలు పండిస్తూ అదనంగా ఆదాయం రావడంతో ఫామాయిల్ సాగుపై రైతులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు.






## బుగ్గారం మండలంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం పలు గ్రామాల పేద అర్హులైన లబ్ధిదారుల కొందరికీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో వచ్చిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సా గౌడ్, పెద్దన్నవేని శంకర్, జంగా శ్రీను, ఆయా గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి అన్ని గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల మద్దునూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ మద్దునూర్ పాఠశాలలో 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులందరినీ ఆహ్వానించి, విద్యార్థులు అప్పటి మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకొని, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్‌రావు, అమర్నాథ్‌రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, సుజాత, సత్య, సత్యనారాయణరెడ్డి, జితేంధర్, మధుకర్, ప్రశాంత్, స్వామి, గ్రామ మాజీ సర్పంచ్, ఎంపిటిసి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్వజ స్థంభ నిర్మాణానికి విరాళం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీకళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో పునర్మిస్తున్న ధ్వజస్థంభ నిర్మాణానికి విరాళం ఇచ్చిన నవదుర్గ సేవా సమితి యూత్ సభ్యులు. శ్రీకళ్యాణ రామచంద్రస్వామి ఆలయం ఆవరణలో గల ధ్వజస్తంభం శిథిలావస్థకు చేరడంతో ఆలయ కమిటీ సభ్యులు పునర్నిర్మాణం చేస్తామని తెలుపగా వెంటనే స్పందించి పునర్నిర్మాణం కోసం నవదుర్గ సేవా సమితి యూత్ సభ్యులు రూ.50 వేలు విరాళం ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య, ఆలయ పూజారి తిరుణహరి సత్యనారాయణలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధ్వజ స్థంభ పునర్నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొ.సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఎండి మహబూబ్‌అలీ నిర్వహణలో కార్యక్రమం నిర్వహించారు. టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి మాట్లాడుతూ ప్రొ.సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడైనా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నయకత్వం వహించాడని ప్రజాస్వామ్యంకు తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరమో యావత్తు సమాజానికి తెలియపరుస్తూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఉద్యమకేరటం అన్నారు. ప్రస్తుత అసమానతల సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చాలని తాడిత పీడిత ప్రజలైన దళితులు ఆదివాసీల విముక్తి కోసం నిరంతరం తపించిన వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ జి.ఎస్ సాయిబాబాను ఉప చట్టం అక్రమ కేసులు పది సంవత్సరాలు జైల్లో నిర్బంధించింది. రాజ్యం




పెట్టిన అక్రమ కేసులన్నీ బుటకం అని నిర్దోషిగా బయటకు వచ్చారు. జైలులో నిర్బంధాన్ని ప్రయోగించి తీవ్ర అనారోగ్యం పాలు చేసి హత్య చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని అన్నారు. ఆ తర్వాత ప్రజా సంఘాల బాధ్యులైన బి.సమ్మయ్య, సిపిఎం బాధ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సమాజం హితం కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టులను ప్రజాస్వామిక వాదులపై నిర్బంధ విధానాలను అవలంభించటాన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. తర్వాత కళ్ళేపెల్లి ప్రణయ్‌దీప్, ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న ఒక దళిత మేధావి ప్రొఫెసర్ జీఎస్ సాయిబాబాను అనేక కేసులు పెట్టి అనారోగ్యానికి గురిచేసి చనిపోయే ముందు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆయన మరణానికి ఎమ్మార్పిఎస్ జోహ ర్లు అర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాధ్యులు ఎం.గోవర్దన్, న్యూడెమాక్రసీ బాధ్యులు ఈ.రాజేందర్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎండి.జావిద్, డీటీఎఫ్ బాధ్యులు ఈ.వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, బీసీ టీచర్స్ సంఘం కే.కుమారస్వామి, సిపిఎం ఏ.ప్రభాకర్, ఏపీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అక్కపెల్లి రమేష్, సిపిఐ డ్యాగల శ్రీను, బీసీ సంఘం బాధ్యులు పైడి, సిపిఐఎంఎల్ పాలక కవిత, కే.లక్ష్మయ్య, ఎండి. సందాని, కందికొండ కుమార్, ఎర్ర సాయిచంద్, దళిత హక్కుల పరిరక్షణ వేదిక చిన్నపెల్లి నర్సింగం, హన్మకొండ శ్రీధర్, సిపిఎం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వామపక్ష సామాజిక ఐక్యతను బలోపేతం చేద్దాం

-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త




వామపక్ష సామాజిక ఉద్యమాలకు బలోపేతం చేసే దిశలో కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాధగోని రవి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ప్రమాదంల పెరిగిందని అట్టడుగు వర్గాల ఉన్న సామాజిక తరగతులకు పెను ప్రమాదం పొంచి ఉందని రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయకుండా పెట్టుబడదారులకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టే విధానాలకు పాల్పడుతున్నారని ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రజా ఉద్యమాలను వ్యక్తులను అణిచివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దోపిడి విధానాలను నిరసిస్తూ సామాజిక అనుచవేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు కదిలి ప్రజా ఉద్యమాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్రమంలో పీడిత పక్షాల ప్రజా గొంతుక ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశంపై తమ స్థాయిలో చర్చనీయాంశం చేయలని గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు ప్రారంభ సూచికగా ఈనెల 17న మచ్చాపురంలోని ఓంకార్ గారి 150 ఫీట్ల స్తూపం దగ్గర వర్ధంతి సభ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, పార్టీ కేంద్రా కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, అప్పనపురి నర్సయ్య, దామ సాంబయ్యలతో పాటు జిల్లా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## నేతాజీ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నేతాజీ గురుకుల విద్యాలయం ఖానాపురంలో చదువుకున్న ఎస్ఎస్‌సి 2003- 2004 బ్యాంచ్ విద్యార్థులు 20 సంవత్సరాల అపూర్వ కలయిక పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు మాకు అందించిన విద్యాబుద్ధులు గురించి మిత్రులందరు చర్చించుకుంటూ ఆనందంగా గడిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పిస్తున్న మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు, అనంతరం మాకు విద్యను అందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు. విద్యని ధనాన్ని ఎవరు దొంగిలించలేరు. మనిషి జీవనశైలి, సమాజంలో ఆరోగ్యం, ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనార్థల గురించి, వివిధ అంశ్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేతాజీ గురుకుల విద్యాలయం స్థాపకులు సుబ్బారావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నాయుడు, ఉపాధ్యాయులు మోషయ్య, రాములు, అనాటి విద్యార్థులు రామకృష్ణ, శివ, నరేష్, మనోహర్, బాలరాజు, దేవేందర్, సుధీర్, వరమేశ్వర్, రమేష్, సదానందం, నగేష్, సంపత్, రాజు, బలేష్, మోహనకృష్ణ, శివరాం, శివకుమార్, శ్రీనివాస్, భరత్, సురేష్, అశోక్, రవి, ఎజాస్, మదర్, భాస్కర్, రాజ్‌కుమార్, ఎల్లస్వామి, హిమబిందు, పద్మావతి, అరుణ, శ్రీలత, స్వాతి, సంధ్య, సృజన, స్రవంతి, మల్లికాంబ, సుమలత, నిరోష, అనిత, మంగమ్మ, సరోజన, రాధిక, హేమ, రాజమణి, రాణి, స్వప్న, ముంతాజ్, అబేద, సరిత పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

పేకాట ఆడుతున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. నమ్మదగిన సమాచారం ప్రకారం మనుబోతులగడ్డ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం ప్రకారం వెళ్లగా అక్కడ పేకాట ఆడుతున్న ఇదే గ్రామానికి చెందిన గుర్రం సదయ్య, వల్లెపు చంద్రయ్య, బీసు రవి, ఎస్‌కే. జాఫర్‌ల వద్ద నుండి 7650 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ బాంజిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జడ్పిహెచ్ఎస్ బాంజిపేటలో 2007-2008 సంవత్సరంలో పది పూర్తయిన పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కోడెం ఈశ్వరమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. దాదాపు 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎస్సెస్సీ ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులంతా కలిసి వారి పూర్వ జ్ఞాపకాలు వారికి పాటశాలలో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా విద్యాభ్యాసాలు, వారి జీవితంలో నిలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య, కుంచారపు రాంరెడ్డి, మహమ్మద్ మస్తాన్, అంకేశ్వరపు కుమారస్వామి, రాంరెడ్డి, మహమ్మద్, మస్తాన్, అంకేశ్వరపు కుమారస్వామి, రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య, విద్యార్థులు రాజేందర్, అలీ, బి.అనిల్, సుమన్, నాగరాజు, ఎం.అనిల్, రాజు, సందీప్, మధూకర్, భాస్కర్, మానస, నవిత, సునీత, కల్పన, రజిత, లావణ్య, సలేంద్ర మమత, దివ్యశ్రీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కొనసాగ యూత్ కృష్ణ చైతన్య యువ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన అభిమానులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య తల్లిదండ్రులు కంది సుధ- వెంకట్‌రెడ్డి, సోదరుడు కంది రవి చైతన్యరెడ్డి, యూత్ సభ్యులు ఉప్పునూతుల రాజు, ననుమాస సాయి, రాయరాకుల శ్రీకాంత్, బర్ల రాకేష్, ఉప్పుల రాజు, ఎదురబోయిన ప్రవీణ్, రాకం యశ్వంత్, ప్రదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అంగ రంగ వైభవంగా దేవీనవరాత్రి ఉత్సవములు ముగించుకొని అమ్మవారిని కోలాట ఆటలతో, బోనాల ఆటలతో అమ్మవారి ఊరేగింపు శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, వంగేటి గోవర్ధన్, పబ్బ రమేష్, వేముల రాజు, బాల విజయ్, రాయపూడి హరికృష్ణ, మాదారం చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రుద్రంగి, ప్రభాతవార్త.

పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రానిదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తన సొంత గ్రామం రుద్రంగి అయిన అచ్చాయకుంట చెరువు మానేరు తీరంలో సోమవారం బంగారు బతుకమ్మ సంబురాలు 2024 పేరిట చేపట్టిన వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ఇలానే కొనసాగించాలని కోరారు. మండల పరిధిలోని ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అలాగే అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చి తమను సంప్రదించాలని సూచించారు. అచ్చాయకుంట తీరం రంగు రంగుల బతుకమ్మలతో సింగిండిని తలపించింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆట పాటలతో హోరెత్తింది.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు సన్మానం

**- స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంగం మహేష్**

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా స్పోర్ట్స్ కక్లబ్ అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అంబటి సాగర్ ఎస్ఎస్‌బిలో ఎస్ఐగా, లింగంపల్లి రవి డీఎస్సీ 2024లో పిటిగా, కబడ్డీలో జాతీయ స్థాయిలో పాల్గొన్న అట్టపెల్లి రిషికేష్, పార ఒలంపియన్ అంతరన్జాతీయ క్రీడాకారుడు సింగారపు బాబును ఘనంగా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో సన్మానించారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంగం మహేష్ మాట్లాడుతూ రుద్రంగి అంటేనే క్రీడలకు పెట్టిన పేరని, తమ గ్రామానికి చెందిన క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం మా గ్రామానికి గర్వకారణమని అభినందిస్తూ మరింత మంది యువకులు ఉద్యోగాల్లో గాని క్రీడల్లో గాని జాతీయ స్థాయిలో రాణించాలని తెలియజేస్తూ క్రీడాకారులకు క్రీడా పోటీలలో పాల్గొనే వారికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కర్ణవత్తుల చందు, తిగుళ్ల శ్రీనివాస్ శర్మ, దయ్యాల నారాయణ, రమేష్, పెద్దులు, అంబటి శ్రీనివాస్, అక్కనపెల్లి శ్రీనివాస్, సింగారపు గంగాధర్, గంగారాజం, గుగ్గిళ్ల తిరుపతి, రోమాల అశోక్, పిఈటిలు అక్కనపెల్లి దేవయ్య, ఆరిపల్లి రవి, లింగంపల్లి రవి, దయ్యాల రాజు, అట్టపెల్లి మల్లేవం, అంబటి రాజేందర్ తదిరులున్నారు.

## అంగన్‌వాడి టీచర్ కుటుంబానికి పరామర్శ

**-ప్రభుత్వ పరంగా రూ.20వేల ఆర్థికసహాయం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గుండెపోటుతో మృతి చెందిన గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడి టీచర్ కర్నింగుల భారతమ్మ కుటుంబాన్ని సోమవారం జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్‌లు పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకుని ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని కుటుంభ సభ్యులకు భరోసా కల్పించారు. మృతురాలి కుటుంబానికి దహన సంస్కారాల కింద రూ. 20వేల చెక్కును డిడబ్ల్యూఓ అధికారి లక్ష్మిరాజం, కుటుంబానికి అందచేశారు. అంగన్‌వాడి టీచర్ కుటుంబాన్ని సీడీపీఓ ఉమారాణి, సూపర్‌వైజర్ రేణుక, జిల్లా యూనియన్ అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత, ప్రధాన కార్యదర్శి కొండికొప్పుల పద్మ, మండల శాఖ అధ్యక్షురాలు మంజులలు కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నాయకులు జంగం రాజు, ప్రసాద్‌రావులు పాల్గొన్నారు.

## ఘనంగా చివరి రోజు సద్దుల బతుకమ్మ ముగింపు వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలలో మంగెల,కమ్మునూర్,కండ్లపల్లి,చర్లపల్లి,తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.9 రోజుల పాటు వివిధ రూపాలలో బతుకమ్మను ఆరాధించి పూజించి చివరి రోజున సద్దుల బతుకమ్మ రోజున బతుకమ్మ పాటలు పాడుతూ,ఆడుతూ దగ్గర్లో గల చెరువులు కుంటలో కాలువలలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఎక్కడైనా దేవతలను పూలతో పూజిస్తారు కానీ పూలనే దేవతలుగా పూజించే అందమైన పండుగ బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నువ్వుల శుద్ధి సత్తుపిండి అనేక రకాలైన పిండి పదార్థాలను ఒకరినొకరు పంచుకున్నారు.అనంతరం బతుకమ్మకు వీడ్కోలు పలికారు.గ్రామాల్లో ప్రత్యేక అధికారులు,ప్రజాప్రతినిధులు,కార్యదర్శులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.పెద్ద ఎత్తున మహిళలు,యువత,పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం పట్టణంలోని బాలసదనంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల సిడిపివో మమత మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సాధికారత సాధించడానికి ప్రభుత్వం ద్వారా అన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.బాలికల స్వయం సాధికారత,ప్రసాధించడానికి దృఢ సంకల్పంతో కృషి చేయాలని సిడిపివో మమత పేర్కొన్నారు.చదువు ఉద్యోగం విషయంలో బాలికలు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు.అందుకు సంకల్పం ఎంతో అవసరం అన్నారు.సాధికారత సాధించేందుకు చదువు ఒక్కటే మార్గమని బాలికలకు వారు కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర బృందం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్విని,కరుణశ్రీ,పివో-ఐసి ఐసిపిఎస్,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, సుందరమ్మ,బాల సదన్‌వార్డెన్,బాల సదన్ స్టాఫ్,బాల సదన పిల్లలు పాల్గొన్నారు.






## సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శన

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కళా బృందం స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. మానవ జాతి మనుగడకు మూలం చెట్లని, పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారని, చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇటి ముందర పెంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకం ఆరోగ్యానికి హానీకరమని, బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని తరిమివేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాటలో రూపంలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శ రాములు, వంతడుపు గణేష్ తదితరులున్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత మాట్ల మధు జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు, గ్రామ యువకులు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ మాట్ల మధు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లను బిఆర్ఎస్ నేతలు, గ్రామ యువకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని యువకులు, నేతలు ఆకాంక్షించారు. జిల్లెల్ల గ్రామానికి రెండు సార్లు సర్పంచ్‌గా పని చేసి గ్రామంలో ఎవరికీ ఆపద వచ్చిన దగ్గరుండి వారి మంచి, చెడులు చూసుకునే మధు రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు సేవ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరి చిరంజీవి, అఫ్రోజ్, బండి శ్రీనివాస్, ఈట్టిరెడ్డి మహిపాల్ రెడ్డి, చింతమడక బాబు, ఆకారపు కృష్ణ, దుగ్యాని శ్రీకాంత్, ఆకారపు బాబు, చెల్లమ్ వినోద్, ఎర్ర వేణు, జక్కుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మహిళకు అవకాశం కల్పించాలి

**టిపిసిసి అధ్యక్షుడిని కోరిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత కొన్నేళ్లుగా కాంగ్రెస్‌పార్టీకి సేవలందిస్తూ ప్రజా జీవితంలో కొనసాగుతున్న సీనియర్ మహిళా నాయకురాలినైన నాకు త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను మాజీ సర్పంచ్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు.ఈ మేరకు శోభారాణి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి విషయంలో పార్టీ ఒక కమిటీ వేస్తుందని అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థి ఎంపిక చేస్తామని,పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు చెప్పారని శోభారాణి తెలిపారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో జరగబోయే కరీంనగర్,మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయని దానిలో పోటీకి పార్టీ సహకరించేలా చూడాలని కోరానని చెప్పారు.మహిళగా మూడు దశాబ్దాలుగా పార్టీకోసం కష్టపడుతున్న నాకు కాంగ్రెస్‌పార్టీ అవకాశం కల్పించాలని టిపిసిసి అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశానన్నారు.మాది రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమని అన్నారు.నా భర్త కరుణాకర్‌రెడ్డి 1988-1995 వరకు బతికెపల్లి సర్పంచ్‌గా,2001-2006 వరకు జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎంపిపిగా పనిచేశారని గుర్తు చేశారు.అలాగే నేను 1995-2000 వరకు పెగడపల్లి జెడ్పిటిసిగా,2019-24 వరకు పెగడపల్లి మండలం బతికెపల్లి సర్పంచ్‌గా ప్రజా జీవితంలో ఉన్నామని వివరించారు.ప్రస్తుతం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని చెప్పారు.1999లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్‌పార్టీ టికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్నానని పార్టీ నిర్ణయం మేరకు తప్పుకొని అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి పాటుపడ్డానని శోభారాణి వివరించారు.ఏనాడు నామినేటెడ్ పదవుల కోసం ఆరాటపడలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలిగా కాంగ్రెస్‌పార్టీలో కష్టపడే మహిళా నేతగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం ఇచ్చానని శోభారాణి తెలిపారు.



## మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన పిఆర్‌టియు నాయకుడు

**మంథని - ప్రభాతవార్త:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా యంగ్ ఇండియా సమీకృత విద్యాసంస్థల ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ సోమవారం హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కర్రు సురేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఈ విద్యా సంస్థలు ఎంతో ఉపయోగపడుతాయని ఇ లాంటి విద్యాసంస్థను మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేయటానికి కృషిచేసిన మంత్రి శ్రీదర్‌బాబును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి ఉన్నారు.

# అన్ని రంగాల్లో సింగరేణిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికే విధంగా సింగరేణిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికకలు సిద్ధం చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఓసిపి 3, సిహెచ్‌పి, సెక్యూరిటీ విభాగం, మెడికల్ విభాగం, రెస్క్యూ విభాగం, జిఎం ఆఫీస్ ఉద్యోగులకు ఓసిపి 3 కృషి భవన్, సిహెచ్‌పిలలో ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అనే అంశంపై సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితిగతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్ కంపెనీ స్థితిగతులను ఎల్ఈడి స్క్రీన్‌పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండంకు పూర్వ వైభవం తీసుకు రావడం కోసం పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వచ్చిన లాభాలలో ఉద్యోగులకే కాకుండా ఒప్పంద ఉద్యోగులకు 5వేల రూపాయలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా సింగరని ఉద్యోగులకు సొంతింటి కలను నిజం చేయడం జరుగుతుందని అన్నారు. జిఎం ఎల్వి సూర్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావడానికి ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఓసిపిల్లో భారీ యంత్రాలను పూర్తి పని గంటలు వినియోగిస్తూ ఉత్పత్తులు, ఉత్పాదకత పెంచాలని కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాలలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి జనార్ధన్, అధికారులు నరసింహా రావు, ఎస్.సంతోష్ కుమార్, ఎస్.అనిల్ కుమార్, ఎర్రన్న, మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, పి.సదానందం, బూక్య దేశాయి, భరత్ కుమార్, డాక్టర్ మహిపాల్, మాధవ రావు, షరీఫ్ మహమ్మద్, టూటౌన్ సిఐ ప్రసాద్ రావు తదితరులున్నారు.

## మలేసియా అంతర్జాతీయ సదస్సుకు కుస్తాపూర్ వాసి



**మల్లాపూర్, ప్రభాతవార్త :** జపాన్‌లో ప్రముఖ ఎంగార్డ్ ఎనాజిక్ టెక్నాలజీ సంస్థ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 18 నుండి 21 వరకు మలేసియా దేశంలో నిర్వహిస్తున్న ప్రొడక్ట్ ట్రైనింగ్, వ్యాపార నిర్వహణ రహస్యాల వర్క్ షాప్‌కి జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ ఎంపిక చేయబడ్డారు. డిజిటల్ టెక్నాలజీ, బిజినెస్ బిల్డింగ్ సీక్రెట్స్‌పై ఎమ్గార్డ్ ఎనాజిక్ సమ్మిట్ పేరుతో ప్రతిష్ఠాత్మకంగా మలేసియా దేశంలో మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సుకి పాల్గొనవల్సిందిగా ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్‌కి ఆహ్వానం అందింది. ప్రపంచం నలుమూల నుండి 1000 మందికి పైగా వివిధ రంగాల్లో పేరుగాంచిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగడా ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం పెంపొందుతాయి

**- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** క్రీడాకారులకు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం పెంపొందుతాయని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకోని మండల పరిధిలోని కేశవపట్నం గ్రామంలో గాజుల నందన్ చోటు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గత పది రోజులుగా తల్లిదండ్రులు గాజుల శ్రీనివాస్ రమాదేవి నిర్వహించిన క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హజరై మాట్లాడుతూ... నందన్ లోటు ఆకస్మికంగా మృతి చెందడం ఆ తల్లిదండ్రులను, బంధువులను, స్నేహితులను ఎంతో బాధిస్తుందని అన్నారు. నందన్ మృతి చెందడం విచారకరమని అన్నారు. నందన్ భౌతికంగా మన మధ్యన లేకున్నప్పటికి ఆయన జ్ఞాపకాలు మన కళ్ళ ఎదుటే కదలాడుతాయని అన్నారు. నందన్ స్వయంగా క్రికెట్ క్రీడాకారుడు కావడంతో ఆయన జ్ఞాపకార్థం కొరకు క్రికెట్ పోటీలను ఆయన జ్ఞాపకార్థం కొరకు క్రికెట్ పోటీలను నిర్వహించారని అన్నారు. ప్రతి ఆటలో గెలుపోటములు సహజమేనని అన్నారు. గ్రామీణ విద్యార్థులు యువతను ఉత్సాహ పరిచేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన కేశవపట్నం జట్టు మొదటి బహుమతిగా రూ. 20016, రన్నర్స్‌గా నిలిచిన నుస్తులాపూర్ జట్టుకు రూ. 10వేలు, మూడో స్థానంలో నిలిచిన అన్నారం టీంకు రూ. 5వేల నగదును అందజేశారు. గెలిచిన కేశవపట్నం క్రికెట్ జట్టు ఆనందంతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, పాఠశాల కమిటి సభ్యులు ఓంకారం, బండారి స్వప్న తిరుపతి, మాజీ ఎంపిటిసి మండల బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపగాని బసవయ్య గౌడ్, గ్రామ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, ఎస్‌సి సెల్ బొజ్జ చంద్రమౌళి, కీసర సంపత్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు వంగ బిక్షపతి, రైస్‌మిల్ మండల అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, మాజీ సర్పంచ్ తాటికొండ సదానందం, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో

# సుంకిసాని రాజ సుమన్ రావు

**మల్యాల, ప్రభాత వార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఈసారి గతంలో కంటె విభిన్నమైన సేవలందిస్తున్న వ్యక్తులు పోటీకి తలపడుతున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతులు, ఫిజియోథెరపి వైద్యులు, రైతన్నలకు బాసటగా నిలుస్తున్న సింగిల్ విండో ఛైర్మన్ తో పాటు జిల్లా ఫోరం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎన్నో సామాజిక సేవలందిస్తున్న సుంకసాని రాజ సుమన్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థిగా రంగంలో ఉండేందుకు సిద్ధమైన్నారు. గడిచిన 25 ఏళ్ళలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుడిగా, ఫిజియోథెరపిస్టు గా సేవలందించి 11 సంవత్సరాలుగా ఫిజియోథెరపి వైద్యుల రాష్ట్ర సంఘం అధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారు. అంతేకాకుండా గొల్లపల్లి సింగిల్ విండో ఛైర్మన్ గా రైతులకు సేవలు అందిస్తూనే జిల్లా ఛైర్మన్ ల సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజా సుమన్ రావు ఈ సందర్భంగా సోమవారం " ప్రభాత వార్త "" తో మాట్లాడారు. తాను ఈసారి ఎన్నికల బరిలో ఉండి పట్టభద్రుల సహకారంతో శాసనమండలిలో పట్టభద్రుల సమస్యల సాధన కు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని ఆయన కోరారు.



# రోడ్డు మీద గుంతలతో పొంచి ఉన్న ప్రమాదాలు

## నిద్రావస్థలో ఆర్అండ్బీ అధికారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని ప్రధాన రహదారిపై నిత్యం గుంతలు పడి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు మరామ్మత్తులు చేయకుండా ఆర్అండ్బీ అధికారులు నిర్లక్ష్యం వహించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పై చిత్రంలో చూడండి సీతారాంపూర్ స్టేజీ సమీపంలో రోడ్డుపై గుంత పడి ప్రమాదకరంగా మారింది. గత నాలుగు రోజుల నుండి ఉన్న ఈ ప్రమాదకరర గుంతను వాహనదారులు, బాటసారులు ప్రమాదం పొంచి ఉన్నదని గమనించి గుంత ఉన్నట్లు తెలిపే సంకేతాలను మొక్క రూపంలో ఉంచారు. దీంతో ఆ మొక్కను చూసిన వాహనదారులు దూరం నుండే అక్కడ ఏదో ఉన్నదని గమనించి వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళుతున్నారు. దీంతో ప్రమాదాల నివారణకు తాత్కాలికంగా మాత్రం బ్రేక్ పడింది. అటు కొత్తపల్లి నుండి ఇటు కొండాపూర్ వరకు గల ప్రధాన రహదారిపై నిత్యం ఏదో ఓ చోట రోడ్డుపై గుంతలు పడుతూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకోని ఆర్అండ్బీ అధికారులు నిద్రావస్థను వీడటం లేదని వాహనదారులు, బాటసారులు అంటున్నారు. ఇలాంటి ప్రమాదకర సందర్భాలను గుర్తించి ఎవరో ఒకరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డు మరామ్మత్తులు చేయడం పరిపాటి అవుతుంది. ముఖ్యంగా ఈ విషయంలో పోలీసులు ఈ గుంతలను, రోడ్డుకు సమీపంలో ఉన్న ప్రమాదకర చెట్లను తొలగించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.



# ప్రజావాణి ఆర్జీలను వేగంగా పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులు 22

## అదనపు కలెక్టర్ పి.రాంబాబు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను,అదనపు కలెక్టర్ గౌతంరెడ్డితో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని,అదికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల,కోరుట్ల, ఆర్డీవోలు,మధుసూదన్ ,శ్రీనివాస్,కలెక్టరేట్ ఏవో హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సారెస్పీ కోదండ రామాలయం నూతన కమిటీ ఏకగ్రీవం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

కోదండ రామా లయం ఎస్సాఎస్పీ క్యాంపు మెట్‌పల్లి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీ 28 మందితో కూడిన కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కమిటీ కాల పరిమితి మూడు సంవత్సరాలుగా ఉంటుందని ఆలయ కమిటీ తెలిపారు. దీనికి నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎస్సారెస్పీ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎస్సారెస్పీ కాంపు కార్యాలయం వారు గౌరవ అధ్యక్ష బాధ్యతలు వహిస్తారు. నూతన అధ్యక్షులుగా జువ్వాడి నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా జెట్టి లింగం, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఎర్రోళ్ళ హన్మాండ్లు యాదవ్, యామ రాజయ్య, మాన్కాల గంగాధర్ వీరు ఉపాధ్యక్షులుగా ఉంటారు. మరియు ప్రధాన కార్యదర్శిగా బల్లు కాశీరావు, జెట్టి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా నేమూరి లక్ష్మణ్, ఇల్లెందుల శ్రీనివాస్, సలహాదారులుగా నేరేళ్ళ దేవేందర్, వెలుముల రాంబాదు, క్యాషియర్‌గా పబ్బ లింబాద్రి మరియు కమిటీ కార్యవర్గ సభ్యులుగా బోయిని ప్రవీణ్, గుఱ్ఱాల ప్రకాష్, సుతారి బాలరాజు, సుతారి లింగారెడ్డి, బొడ్ల ఆనంద్, బొడ్ల శ్రీనివాస్, ఎదులాపూర్ కుమారస్వామి, చేని రమేష్, నేరేళ్ళ నారాయణ, బొడ్ల రమేష్, తోట ప్రవీణ్, చింతల శ్రీకార్ గౌడ్, సుంకేటి విజయ్, చాడ చందు, ఆర్మూర్ లక్ష్మీనారాయణ, కల్లెడ నారాయణ, ర్యాగల అశోక్, తోపారం నాగయ్య, ఖమ్మం నాగరాజు, మనోజు, గుండ్ల హరీష్, కొండ అరుణ్, పుల్లూరి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అనంతరం ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన కార్యవర్య సభ్యుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎన్నికైన వారు తెలిపారు. ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## నియోజకవర్గం కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డి..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డి నియామకం..కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎడ్ల జోగిరెడ్డి గత రెండు దశాబ్దాల క్రితం తెలంగాణ ఉద్యమం పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు.ఉద్యమ పోరాట సమయంలో అనేక మంది మహనేతలు,నాయకులతో కలిసి ఉద్యమంలో పాల్గొని చురకైన పాత్ర పోషించారు.తెలంగాణ ఉద్యమంలో ఎడ్ల జోగిరెడ్డి సేవలను గుర్తించిన రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ చీమ శ్రీనివాస్ మానకొండూర్ నియోకవర్గం కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డిని నియామకం చేసినట్లు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భం ఎడ్ల జోగిరెడ్డి మాట్లాడూతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అద్యక్షులు చీమ శ్రీనివాస్ ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్,జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం అబినందనీయం...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం యాదవుల పల్లెలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పై ప్రత్యేక చొరతో అన్ని వర్గాల ప్రజలకు అంతర్జాతీయ స్ధాయిలో విద్యను అందించాలనే దృక్పథంతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం సంతోషదాయకం అన్నారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని శ్రీరాములపల్లి,మల్లన్నపేట గ్రామాలలో అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.గొల్లపల్లికి చెందిన గడ్డం



జలేంధర్‌రెడ్డి,శ్రీరాములపల్లిలో నూతుల జనార్ధన్‌రెడ్డి,మల్లన్నపేటలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ముత్యాల గంగారాం, ముత్యాల తిరుమలలు ఇటీవల అనారోగ్య,ఇతర కారణాలతో మృతి చెందగా సోమవారం రోజున ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గొల్లపల్లి మండల కేంద్రా నికి చెందిన చిర్ర దిలీప్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.వెంట ఎంసి చైర్మన్ భీమ సంతోష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో ఆఫీసులో కార్యదర్శులకు సన్మానం

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.శ్రీనివాస్ ఎంపిడివో,షేక్ అఫ్జల్‌మియా ఎంపివో చేతుల మీదుగా బుగ్గారం పంచాయతీ కార్యదర్శి అక్బర్,వెల్గొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజకు బతుకమ్మ దసరా పండుగలను ఘనంగా విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.ఇరువురికి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షుడు సతీష్,రాజన్న,రాజు,భాస్కర్, ఆమిర్,రాజశేఖర్, కార్యదర్శులు ,ఎంపిడివో ఆఫీస్ స్టాప్ పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డును సందర్శించిన సీడీఎంఏ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మున్సిపాలిటీలలో చెత్త నిర్వహణ సరిగా ఉండాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డైరెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) వీపీ గౌతమ్ అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జనగామ పట్టణంలోని డంపింగ్‌యార్డు, డీఆర్‌సీసెంటర్, రంగప్పచెరువు, రెండు పడక గదులను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సీడీఎంఏ వీపీ గౌతమ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డను ముందుగా పరిశీలించి చెత్త నిర్వహణ సరిగా ఉండాలని, సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తిచేసి దానిని తరలించాలన్నారు. డీఆర్‌సీ



సెంటర్ గురించి మాట్లాడుతూ పేరుకపోయిన పొడిచెత్తను త్వరగా తరలించాలన్నారు. వర్మీకంపోస్టు షెడ్‌లోనే ఎరువును తయారు చేయాలన్నారు. రంగప్పచెరువును సందర్శించి చెరువు అభివృద్ధికోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను పంపించాలన్నారు. అదేవిధంగా చాకలి ఐలమ్మనగర్, మూడవ విడత ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం కాలనీలో నిర్మిస్తున్న రెండుపడక గదులను పరిశీలించి నిధులకు కొరత లేదని, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను సీడీఎంఏ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంకోసం చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజలు అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి పదిహేడు దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని పలు సమస్యలపై బాధితులు అదనపు కలెక్టర్‌కు దరఖాస్తులు సమర్పించారు. ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు-కోతుల దాడినుంచి రక్షించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ పట్టణంలో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ పసి పిల్లలపై, మహిళలపై దడిచేస్తుండడంపట్ల సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. ఈసందర్భంగా కుక్కలు, కోతుల స్వైరవిహారంతోపాటు పిల్లలు, మహిళలపై దాడులనుంచి ప్రజలను రక్షించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్‌చేశారు. అనంతరం పట్టణ కమిటీ సభ్యులు కల్యాణం లింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంవల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇండ్లలోకి చొరబడుతున్నాయని అడ్డగించిన వారిప దాడులుకూడా చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. వీధులలో వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులు సైతం కూరగాయలు, పండ్ల బండి వారు కోతుల దాడులపట్ల వారి వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్నారు. అదేవిధంగా వీధికుక్కల స్వైరవిహారంతో చిన్నారులు గాయాలపాలవుత ున్నారని, వాహనాలపై వెళ్లుతున్న ప్రజలపైకూడా కుక్కలు వెంబడించడంపట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈవిషయమై మున్సిపల్ అధికారులకు అనేకమార్లు విన్నవించినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కుక్కలు, కోతుల నివారణకోసం చర్యలు చేపట్టాలని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఎండి.అజారుద్దీన్, లలిత, కళ్యాణి, ఉపేందర్, ప్రశాంత్, మునీర్, లక్ష్మీనరసింహారెడ్డి, పద్మ, రజిత, కనకాచారి, కుమార్, పద్మ, భవాని, రజిత, సుధాకర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# డ్రైనేజీలను పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

## - ఇరవైరోజులుగా 9వార్డులో డ్రేనేజీ తీయని దుస్థితి

## -ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో గిర్నిగడ్డ ప్రాంతంలో ఉన్న 9వ వార్డులో మున్సిపాలిటీ సిబ్బంది గత ఇరవై రోజులుగా డ్రైనేజీలు శుభ్రం చేయడంలేదని, దీంతో డ్రైనేజీలు చెత్తాచెదారంతో పేరుకపోయినట్లు స్థానిక వార్డు ప్రజలు మహమ్మద్ అన్వర్‌పాషా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలు మలేరియా, డెంగ్యూతోపాటు పలు విషజ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని, దారిపొడవునా పిచ్చి చెట్లు, గడ్డి పెరిగిపోయి అందులోని పాములు, విషపురుగు వస్తున్నాయని తెలిపారు. ప్రజలు రోగాలకు గురవుతున్నా ఇరవై రోజులుగా డ్రైనేజీలను శుభ్రం చేయకుండా మున్సిపల్ సిబ్బంది పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో చెత్తాచెదారం పేరుకపోయి దోమలు, ఈగల స్వైరవిహారంతోపాటు దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి 9వ వార్డుతోపాటు జిల్లాకేంద్రంలోని ప్రతీ వార్డులో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి వార్డులను శుభ్రంగా ఉండేవిధంగా స్వచ్ఛభారత్ స్వచ్ఛవార్డుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో మహమ్మద్ అన్వర్‌పాషాతోపాటు ఎండి.యాకుబ్‌పాషా, ఎండి.లేబెల్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

జనగామ మండలం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు విద్యార్హతలు 7వ తరగతి చదివి ఉండాలని, వీరి వేతనం రూ.9,750 ఉంటుందన్నారు. ఈ పోస్టుకు జనగామ మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 17వ తేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9010931250 / 8985027380 నంబర్లను సంప్రదించాలన్నారు.

# రజకసంఘం ఆధ్వర్యంలో వాసంతి కి ఘనసన్మానం



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో పొన్న వాసంతి ఏఈఈ గా ఉద్యోగం సాధించడంపట్ల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన పొన్న రేణుక-రాజశేఖర్ దంపతుల కుమార్తె వాసంతి ప్రొ.జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో బీటెక్ చదవి జనగామ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తుంది. ఈ క్రమంలోనే వాసంతి ఉన్నత ఉద్యోగానికి పరీక్షరాసి ఏఈఈగా ఉద్యోగం సాధించడంపట్ల సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి పొన్న ఉపేందర్, పొన్నరవి, పొన్న మధుకుమార్, ఎలిషాల రాజేశ్వర్, పొన్న వెంకటయ్య, పొన్న భిక్షపతి, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్, పొన్న దుబాయ్‌శ్రీను, పొన్నరాజు, రమేష్, రాజు, పెద్దరాజు, గౌతమ్, జైచందర్, రమేష్, మచ్చశ్రీను, కొండన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిల్పూరు, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో జడ్పీ పాఠశాలలో 2010-11బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో పదమూడేళ్ల అనంతరం కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించఆరు. ఈసందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువుచెప్పిన ఉపాధ్యాయులను మర్యాదపూర్వకంగా పిలిపించి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొంఆరు. ప్రధానోపాధ్యాయుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శైలజ, విజయలక్ష్మి, పద్మజ, పావని, విద్యార్థులు తాళ్లపల్లి పల్లవి, ప్రవల్లిక, మానస, నవ్య,కుమార్, వెంకటరమణ, కోటిలింగం, భాస్కర్, జాన్, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యమేళ

*బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



రాష్ట్ర వైద్యవిధాన్ పరిషత్ కమిషనర్ డా.అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం సామాజిక ఆరోగ్యకేంద్రం బచ్చన్నపేట ప్రత్యేక డాక్టర్లచే ఆరోగ్య మేళ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యుడు, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డా. ఆదిలక్ష్మి, నేత్ర వైద్యనిఫుణులు డా.అరుణ, డా.సృజన, డా.సది సుదర్శన్‌రెడ్డి, వైద్యబృందం పాల్గొన్నారు. ప్రతీనెలా రెండవ శనివారం దసరా రావడం వల్ల సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతీనెల రెండవ శనివారం జరిగే ఆరోగ్య శిబిరంను ప్రజలు వినియోగించుకోవాలని డా.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

- గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని విస్మరించింది
- మండల, జిల్లా స్థాయిలో కోచింగ్ సెంటర్లు
- సిఎం కప్ టార్చ్ రిలే క్రీడా ర్యాలీకి

ఘన స్వాగతం పలికిన క్రీడాకారులు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం క్రీడలను విస్మరించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. సోమవారం పట్టణంలోని శాస్త్రినగర్ నుంచి సిఎం కప్ టార్చి రిలే క్రీడా జ్యోతి ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. శాస్త్రి నగర్ నుంచి జూనియర్ కాలేజీ వరకు ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లని, ఇక్కడి నుంచి జాతీయ అంతర్జాతీయ క్రీడా కారులున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు క్రీడల ను విస్మరించి పాలన కొనసాగించిందని, సిఎం రేవంత్ రేడ్డి సహజంగా వాలీబాల్ క్రీడాకారుడు కాబట్టి క్రీడలనుప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పంతో క్రీడలకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి ప్రతి మండల, జిల్లా హెడ్ క్వార్టర్స్ లలో కబడ్డీ, వాలీబాల్, కోకో, ఇతరత్రా క్రీడలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడా శాఖ మంత్రితో చర్చించి ఒలంపిక్ క్రీడలను తెలంగాణ ప్రాంతంలో నిర్వహించాలని ఇక్కడి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వివరించారని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే క్రికెటర్ క్రీడాకారుడు సిరాజ్ జానీ, నికిత్ జరిన్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చి ప్రోత్సహించారని, అలాగే వరంగల్ క్రీడాకారుడకి కోటి రూపాయల నగదును అందించి వరంగల్ నడిబొడ్డులో ఆరువందల గజాల స్థలన్ని కేటాయించి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలపై ప్రత్యేక మక్కువ చూపిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో అలాగే జిల్లా కేంద్రంలో కోచింగ్, జిమ్ సెంటర్‌లను నెలకొల్పే సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, డివైఎస్ఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య, చిలుక సతీష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ దమ్మ దీక్ష, సామ్రాట్ అశోక విజయ దశమి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



శాంతి, కరుణ, ప్రేమకు చిరునామాగా సామ్రాట్ అశోక విజయ దశమి, బాబా సాహేబ్ అంబేద్కర్ 68వ దమ్మ దీక్ష దినోత్సవాన్ని గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్యలు తదాగత గౌతమ బుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిన సీనియర్ జర్నలిస్ట్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు మాట్లాడారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కొంకటి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ కలవల సంజీవ్, జిల్లా నాయకులు కలవల రాజేశం, దావు శ్రీకాంత్ తదితరులున్నారు.

## దాడి చేసుకుంటూ న్యూసెన్స్ క్రియేట్ చేసిన వారికి ఎసిపి కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో 35వేల మంది పాల్గొన్న దసరా వేడుకల్లో కొంత మంది యువకులు దాడి చేసుకుంటూ న్యూసెన్స్ క్రియేట్ చేశారు. దీనిపై వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి కేసు నమోదు చేసి, ఇరు వర్గాలపై క్రిమినల్ కేసులు పెట్టారు. అంతేగాకుండా వారి తల్లిదండ్రులను పిలిపించి ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. భవిష్యత్‌లో ఎప్పుడు కూడా ఇలాంటివి మరోసారి జరగకుండా మందలించారు. భవిష్యత్‌ల ఇట్లాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

నర్సింహులపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, అక్కిరాల గ్రామాల నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ అన్నారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుకను తోలుకోవడానికి ప్రభుత్వ అనుమతి అవసరమన్నారు.అనుమతి తీసుకుంటెనే ఇసుకతను తోలుకోవాలని,ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించే కేసులు తప్పవని హెచ్చరించారు.

## కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం కోసం వినతి

నడికూడ,ప్రభాతవార్త:

గ్రామాల్లో కోతుల బెడద ఉన్నందున నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో కోతుల బెడద నుండి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామంలోని కొంత మంది యువత గ్రామ కార్యదర్శికి గ్రామపంచాయితీలో వినతి పత్రం ఇచ్చారు.కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.గ్రామ సభలో ఇదే సమస్యను ప్రధాన అంశంగా తీసుకొని గ్రామ పెద్దలతో మాట్లాడి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి కరుణాదేవి తెలిపారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## విలేకరులకు ఉచితంగా ఎర్ర చందనం మొక్కల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం కెపిఎన్ ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో విలేకరులకు ఉచితంగా ఒక్కొక్కరికి రెండు ఎర్ర చందనం మొక్కలను పంపిణీ చేశారు. రూ.9లక్షల బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కెపిఎన్ ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కెపిఎన్ ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలోని పత్రికా విలేకరులకు ఉచితంగా ఎర్ర చందనం చెట్ల పంపిణీ నిర్వహించడంజరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి 4.50లక్షలు ఒక్కో మొక్కకు అగ్రిమెంట్ కూడా కెపిఎన్ ఎంటర్ ప్రైజెస్ తరుపున అందజేయడం జరిగిందని, ఎర్ర చందనం మొక్కలు కావాల్సిన వారు 9985642142కు ఫోన్ చేసి తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిఎన్ ఎంటర్ ప్రైజెస్ అధిపతి లాటుకూరి క్రాంతి కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ చెన్నూరి నాగరాజు, గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, లాటుకూరి సుహంత్ తదితరులున్నారు.

## కేంద్ర బొగ్గు శాఖమంత్రికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి విశ్రాంత కార్మికులు కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. గత 27 సంవత్సరాల కోల్ పెన్షన్ పెరగటం లేదని, కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ బోర్డు తీసుకునే నిర్ణయాలు అమలులో చేయడం లేదని, రిటైర్డు బొగ్గు గని కార్మికులకు అపరిమిత ఉచిత వైద్య సౌకర్యం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించాలని, తెల్ల రేషన్ కార్డుకు అర్హత కల్పించేలాగా రాష్ట్ర ప్రభుత్వంతో చెప్పాలని, చమురు సంస్థలలో అమలు పరుస్తున్న ప్రత్యేక నగదు పథకంను సింగరేణి రిటైర్డు ఉద్యోగులకు ప్రవేశ పెట్టాలని, లాభాలలో వాటా సింగరేణి రిటైర్డు కార్మికులకు కూడా చెల్లించాలని, అతి తక్కువ కోల్ పెన్షన్ పొందుతున్న విశ్రాంత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వృద్ధాప్యఆసరా పెన్షన్ మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారేపల్లి బాబు రావు, సారంగ చారి, ప్రకాష్ చారి, ఎస్.ప్రభాకర్, వి.చంద్రశేఖర్, మాధవ రావు తదితరులున్నారు.

## ఈ వానకాలం ధాన్యం సేకరణపై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం బాగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణకు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన 24 గంటలు పనిచేసే ఫోన్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ కంట్రోల్ రూంలో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పనిచేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయిన వెంటనే కంట్రోల్ రూంకి ఫోన్ చేసి తెలియజేయవచ్చని సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 180042500333 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

నకిరేకల్ 14 ప్రభాతవార్త



నకిరేకల్ మండలంలోని చీమలగడ్డ తాటికల్ పిఏసిఎస్ మరియు ఐకెపి సెంటర్లు ప్రారంభించి ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి రైతులను కొనుగోలు విషయంలో ఏలాంటి ఇబ్బందులు పెట్టకుండా శరవేగంగా ధాన్యం కొనాలని చెప్పే సిఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరియు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారం సోమవారం పిఏసిఎస్ సెంటర్లను మరియు ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. రైతులందరు మీ ధాన్యాన్ని నకిరేకల్ పిఏసిఎస్‌కు తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఏ గ్రేడ్‌కు రూ.2320, బి గ్రేడ్‌కు రూ.2300 సన్నధాన్యానికి రూ.2320 మరియు 500 బోనస్‌గా ఇవ్వడం జరిగింది. సన్న ధాన్యానికి వేరే కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో రైతులు సన్న ధాన్యానికి మొగ్గు చూపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్‌లో ఏలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకంగా తహసీల్దార్ మరియు నేను గాని పిఏసిఎస్ చైర్మెన్ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ చేస్తారు. ఈ సెంటర్లు రైతాంగంతో పాటు మిల్లర్లతో కూడా మాట్లాడి ధాన్యాన్ని త్వరగా విక్రయించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు, సిఈఓ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి జాన్మియా, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, మానిటరింగ్ ఆఫీసర్ జమీల్, తహసీల్దార్ టిపిసి నాగరాజుగౌడ్, రైతులు పాల్గొన్నారు.

# పట్టణస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
శనివారం నాటికి మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి
ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన చోట లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గ్రామీణస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికి పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఎల్ఆర్ఎస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలాలలో గత వారం వెయ్యి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని వారిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కారం వేగం పెంచాలని వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒకచోట కూర్చొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టిగేజ్‌లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్దిదారుల జాబితాను మండలాలు, గ్రామాల వారిగా శనివారం లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్దిదారుల గుర్తింపు పూర్తి చేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని ఎట్టి పరిస్థితులలో



వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంకా బాగా పనిచేసి ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్‌లోచ చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే, సబ్ డివిజన్ రికార్డు వంటి పనులన్నింటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇన్‌చార్జి ఆర్‌డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్‌డిఓ శ్రీరాములు, చండూర్ ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గృహ నిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్ తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాతదులు భూ సమస్యలు భార్యభర్త మధ్య విబేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతువేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం ఎం.ఎస్.పి. ధర ఏ గ్రేడ్ రకానికి 2320, సాధారణ రకానికి 2300 రూపాయలుగా ప్రభుత్వం ఇస్తుందని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం త్వరగా ప్రారంభించాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ల సజావుగా సాగేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, ఏఈవో గిరి బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, సింగిల్విండో మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవిత అంజిరెడ్డి, మామిడి శ్రీరాములు, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మేడిస్వామి, సీఈవో బొంతల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్, కొంపల్లి వెంకట్ రెడ్డి చీమల వీరేశం, గోలి గణేష్, మూరగొని యాదయ్య, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన నర్సింహ, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి నరేష్, అంశల శ్రవణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిపి సంయుక్తంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్‌లో డిమాండ్ ఉందని, సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడు తున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగును ప్రోత్సహిస్తుందని, అందులో బాగంగానే సాగు చేసే రైతులకు బోనస్ 500 ఇస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకం కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాదాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల డిమాండ్ మేరకు కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లడుతూ ధాన్యం తూకాల్లో మోసాలకు తావులేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అద్యక్షులు ఎలుక రాజు, కృష్ణబాబు, మామిడి అనిల్, బి. రాజు, జ్యోతి, , శ్రీధర్, కొండల్ రావు, అంకూస్, పి. చిరంజివి, డి. లింగారెడ్డి, కె. సంపత్, శ్రీకాంత్, సుధాకర్‌రెడ్డి, బి. సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.






## రోడ్డు వెడల్పు చేపట్టొద్దని ఎమ్మెల్యేకు వినతి పత్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణ ప్రధాన రహాదారులను వెడల్పు చేయొద్దని సోమవారం భవన యాజమానులు, కిరాయిదారులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటూ జీవితాలను వెల్లదీస్తున్నామని, రోడ్ల వెడల్పు చేయడంతో తమ జీవితాలు రోడ్డుపై పడతాయని వాపోయారు. రోడ్ల వెడల్పు చేసినచో 243 దుకాణాదారులు ఇబ్బందులను ఎదుర్కొంటారని తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేసిన తరువాత రోడ్ల వెడల్పు అవసరం ఉంటే చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. మూడు సంవత్సరాల వరకు రోడ్డు వెడల్పు చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచినా ఎన్నికల సందర్భంగా ఎన్నికల హామీలను అమలు చేయకుండా ముఖ్యంగా వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలు నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి సభ్యత్వాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా సభ్యత్వ కో కన్వీనర్ నర్సింహ రాజు, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, నాయకులు గణపతి, సారయ్య, మోరే స్వామి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కొరతతో ఎండిపోతున్న పోలాలు

## -దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం అందించాలి

## -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*



గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువు కింద శ్రీరామ్ పతి కాలువ చివరి ఆయకట్టు దాదాపు 150 ఎకరాల వరి పంట పొలాలు ఎండిపోయిందని సోమవారం నాడు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ నీటి కొరతతో దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంపతి కాలువ నీరు చివరి ఆయకట్టు నీరు అందలేదని చివరి ఆయకట్టుకు నీరు అందకముందే కాల్వకు గండి పడి రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. అంతే కాకుండా శ్రీరాంపతి కాలువ నుండి అక్రమంగా 250 మోటార్లతో అక్రమ సాగు చేయడం వల్ల వాస్తవ ఆయకట్టుకు రైతులకు నీరు అందడం లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం పదేళ్లలో కాలువలకు మరమ్మత్తుల కోసమైనా, షిల్ట్ తీయడం కోసమేనా ఒక్క రూపాయి కూడా కట్టించలేదన్నారు. ఈ విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మరి ములుగు జిల్లాకు సీతక్క మంత్రిగా ఉండి కాలువల మరమ్మత్తులకు డబ్బులు కేటాయించకుండా షిల్ట్ తీయకుండా నేటి వరకు కూడా నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. వెంటనే మంత్రికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కాలువ గండి పూడ్చిన రైతులకు నీరు వచ్చే అవకాశాలు కూడా లేవని పేర్కొన్నారు. ఇప్పుడు ఎండిపోయిన పొలాలకు నీళ్లు వచ్చిన ఈ పొలాలు పూర్తిగా ఎండిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఎకరాకు 30 వేల పెట్టుబడి పెట్టారని పేర్కొన్నారు. అధికారులు ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి ఎకరాలకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్కత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిళ్ల చిట్టిబాబు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, రైతులు రసపుత్ రవి, పుప్పాల రాజన్న, మారబోయిన సారయ్య, కోటి, బానోతు బాలు, శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో ఆలయ్ బలయ్ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పుట్టి పెరిగిన ఎర్రం మురళీ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, స్వీయ చరిత్ర పుస్తకాన్ని క్రీడా విజ్ఞాన కళ వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పలు రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారిని సన్మానించారు.

## పోతారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారంలో సోమవారం సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏటా దసరా అనంతరం బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఇక్కడ ఆనావాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా గ్రామంలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద సాముహికంగా బతుకమ్మలతో మహిళలు ఆటపాటలతో సందడి చేశారు.

## దాత సహకారంతో పోషక పానియాలు అందజేత

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా ఎస్. హెచ్. ఈ. పి. ఎ. ఆర్. డి(ఎన్‌జిఓ) ఫ్లడ్ రిలీఫ్ సెంటర్ సిఈఓ రొయ్యురు సురేష్ దాత సహకారంతో మండల పరిధి ముల్కనూరు పంచాయితీ పరిధిలో పోషక విలువలున్న పోషకపానియాలను అందజేశారు. జిల్లా ఫ్లడ్‌రిలీఫ్ సెంటర్ సిఈఓ రొయ్యురు సురేష్ అందించిన పోషకపానియాలను సోమవారం మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్ ఆద్వర్యంలో ఇంటింటికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు 3లక్షల విలువైన శీతల పోషక పానియాలను ముల్కనూరు పంచాయితీ పరిధి ఇంటింటికి అందజేయడం జరిగిందని తెలిపారు. మానవతాదృక్పథంతో ఆలోచించి గ్రామీణప్రాంత ప్రజలకు ఏదో ఒక సహకారం చేయాలనే ఆలోచనకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన జనార్ధన్, సయ్యద్ హకీమ్, కొమ్మనబోయిన సతీష్, గొట్టిపర్తి మదార్, పోతుల వెంకన్న, కొత్తపల్లిసందీప్ కుమార్, ఎద్దురవి, కొంగరాము, మంకిడి రామారావు, తదితరులున్నారు.



# జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న సీఎంకప్ క్రీడాజ్యోతి

-ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన టార్చ్ ర్యాలీ...

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-జెండా ఊపి క్రీడాకారుల టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపలి



గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లాకు వచ్చిన క్రీడాకారుల ర్యాలీ గురించి ఆయన మాట్లాడుతూ సీఎం కప్ గురించి గ్రామీణ ప్రాంత యువతకు అవగాహన కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్ అంశాలలో ఈనెల 21వ తేది నుండి డిసెంబర్ 5వ తేది వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లాకు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడలపై అవగాహన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబర్ 3వ తేదిన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుతపరంగ క్రీడాకారులకు ఒక బస్సును ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో అవగాహన కొరకు తిరుగుతూ ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. ఈ నెల 21వ తేది నుండి గ్రామ మండల, జిల్లా స్థాయిలో జరుగనున్న క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది కాబట్టి జిల్లాలోని క్రీడాకారులు సీఎం కప్పు క్రీడల్లో పాల్గొనేందుకు సన్నద్ధమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు దేశ స్థాయి వరకు పెరిగే విధంగా సీఎం కప్పు ద్వారా ప్రభుతపరంగా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. భూపాలపల్లి ర్యాలీ అనంతరం ములుగు జిల్లాకు బయలుదేరి వెళ్లిన క్రీడాకారుల టార్చ్ ర్యాలీ. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి జైపాల్ నాయక్, డిఎస్పీ సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోర్ట్స్ అధికారి రతన్ కుమార్,ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ పరిపాలన అధికారి ఏఎన్ గోకుల్, ఖమ్మం అట్లెటిక్ అకాడమీ కోచ్ ఎం.డి గౌస్, పిఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఆర్జీలు సకాలంలో పరిష్కరించండి

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను విభాగాల వారీగా అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటి వరకు ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అన్ని విభాగాల వారీగా ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్‌లపై సమీక్షించి ఆయాశాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కె.రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్, కుమార్ గౌడ్, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు సిహెచ్‌సిని బాగుచేయండి

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రోగులకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్న గూడూరు సిహెచ్‌సిని బాగు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు గూడూరు మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం స్థానిక తహసిల్ కార్యాయంలో ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ మండలమైన గూడూరులో ఉన్న సిహెచ్‌సిలో ఏడుగురు వైద్యులు ఉన్నప్పటికీ వారు వంతుల వారీగా డ్యూటీలు చేస్తూ ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని వారు తమ వినతిపత్రంలో ఆరోపించారు. ప్రస్తుత సీజన్‌లో విష జ్వరాల బారిన పడుతున్నవారి సంఖ్య ఎక్కువగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం క్యూ కడుతున్నారని, సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని, అదేవిధంగా టెస్టుల కిట్టుల పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో లేక జ్వర పీడితులు పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారన్నారు. గూడూరు సిహెచ్‌సిలో బెడ్స్ సరిపోక కొన్ని సందర్భాల్లో ఒకే బెడ్‌ను ఇద్దరు, ముగ్గురు రోగులు పంచుకోవాల్సి వస్తున్నదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తరచుగా ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నప్పటికీ డాక్టర్ల పనితీరు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు ధృష్టి సారించి గూడూరు సిహెచ్‌సిలో పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని, టెస్టు కిట్లు అందు బాటులో ఉంచాలని, డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, బండారి సత్యం ఉన్నారు.

మంథని వార్త

# మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ జక్కుల సదానందం, జక్కుల సమ్మయ్య, జక్కుల సుధాకర్ తల్లి రాంబాయి ఇటీవల మృతి చెందగా, సోమవారం ఆమె కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, నాయకులు చల్ల సమ్మయ్య, కూరాకుల ఓదెలు, కారుకూరి సతీష్ తదితరులున్నారు.

# గత స్మృతులను స్మరించుకున్న పూర్వ విద్యార్థులు

**- లద్నాపూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

రామగిరి, ప్రభాతవార్త.



పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై చేరుకొని గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందంగా గడిపారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని వందన హైస్కూల్‌లో 2007-08లో పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సెంటినరీకాలనీలోని సింగరేణి పంక్షన్ హాల్‌లో సోమవారం జరిగింది. హైస్కూల్ కరసా్ౖపండెంట్ ముడుసు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 16 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులందరినీ ఒకే చోట చూడటం తనకేంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బోధన చేసిన గురువులను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. సుమారు 50 మంది పూర్వ విద్యార్థుల ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నర్సింహులపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎర్ర పూర్ణచందర్,కొండం సంజీవ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...నల్లగొండ నియోజకవర్గం ఉపాధ్యాయ శాశన మండలి పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్‌రెడ్డిని అధిక మెజారీటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# దసరా తిరుగు ప్రయాణికులకు ఆర్టీసి భారీ ఏర్పాట్లు

ప్రభాతవార్త- బాలసముద్రం:

దసరా తిరుగు ప్రయాణికులకు వరంగల్ రీజియన్ నుండి ఆర్టీసి భారీ ఏర్పాటు చేసింది. ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం రాత్రి వరకు వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల నుండి 6 రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు 2500 బస్సులు పై చిలుకు పంపినట్లు ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డీ.విజయభాను ప్రభాతవార్త తెలియజేశారు. సుమారు నాలుగు లక్షల పైచిలుకు ప్రయాణికులు రవాణా సౌకర్యం పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకంని ఉపయోగించు కోనుటలో ఆర్టీసి సహకరించినట్లు తెలిపారు. ఆర్డినరీ బస్సులు మొదలు ఏసీ బస్సుల వరకు ప్రయాణికులందరు అధిక సంఖ్యలో ప్రయాణించి ఆర్టీసిని ఆదరించినట్లు



రీజినల్ మేనేజర్ డీ.విజయభాను తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రయాణ సౌకర్యంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పూర్తిగా సహకరించి గత రెండు రోజుల నుండి డబుల్ డ్యూటీతో పాటు హైదరాబాద్ రూట్‌లో ఒక్కొక్క డ్రైవర్ కండక్టర్ మూడు ట్రిప్పులు డ్యూటి చేసి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బాగా కష్టపడ్డారని వారికి భోజనం ఏర్పాట్లు కూడా చేశామని వారికి ప్రత్యేక శుభాకా oక్షలు డి.విజయభాను తెలిపారు. వారితో పాటు తిరుగు ప్రయాణంలో పూర్తిగా బస్టాండ్‌లో ఉండి రవాణా సౌకర్యాలకు ఎప్పటి కప్పుడు మెరుగుపరుస్తూ పూర్తిగా సహకరించిన డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మాధవరావు(మెకానికల్)లతో పాటు తొమ్మిది డిపో మేనేజర్లు, సూపర్వైజర్లకు, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పాక్స్ చైర్మన్ పూర్ణచందర్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాల్‌కు ఏ గ్రూడ్ ధాన్యం రూ.2320, బి గ్రేడ్ ధాన్యం రూ.2300, సన్న ధాన్యంకు 2800రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని అన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి, మాజీ సర్పంచ్ మేకల కవితరాజు, డైరెక్టర్లు సిద్దులు, ప్రభాకర్, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్‌రెడ్డి, బైరగోని దామోదర్, స్థానిక రాజయ్య, బేజాడి నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, సిద్దారెడ్డి శ్రీను, రాజయ్య, పాక్స్ సిబ్బంది నరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :

మండలంలోని సింగరాజుపల్లి గ్రామం పాలడుగు నవనీత అను మహిళ వంద డయల్‌కు ఫోన్‌చేయగా వెంటనే పోలీస్‌కానిస్టేబుల్ ఎండి.మసూద్ అక్కడికి వెళ్లి జరుగుతున్నటువంటి గొడవ గురించి చుట్టుపక్కవారిని విచారణ చేస్తున్న క్రమంలో మేడ నగేష్ అనే వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం పరిచి దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన అతడిపై ఎండి.మసూద్ దరఖాస్తు ఇవ్వగా మేడ నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలపరిధిలో ప్రజలు ఎవరైనా పోలీసు విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై కఠినచర్యలు తీసుకోబడునని తెలిపారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

-ఏసీపీ పార్థసారథి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఏసీపీ పార్థసారథి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ఏసీపీ మాట్లాడుతూ దసరా పండగలో భాగంగా దబ్బగుంటపల్లిలో జరిగిన వివాదంపై విచారణ చేపట్టినట్లు కులంపేరుతో దూషించిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు, దీంతోపాటుగా కొడ్వటూరులో గత కొద్దిరోజులుగా పానాది విషయంలో జరిగిన వివాదంపై గ్రామ పెద్దల సమోంలో సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని, లేనిపక్షంలో ఇరువురిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలు గ్రామాల్లోను గల సీసీ కెమెరాలను నిరంతరం పనిచేసే విధంగా మాజీ ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ హమీద్, పోలీస్‌సిబ్బంది పలు వివాదాస్పద కేసులపై వచ్చిన గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా పంతం రేణుక, కాడవేని హైమ, రంగుశ్రీను, కౌడగాని సోమనర్సయ్య, బాసిపాక ఎల్లయ్యలను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా నిజమైన లబ్ధిదారులను పేద, బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియచేశారు. ఈకార్యక్రమంలోగ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఎస్సీ, బీసీ మైనార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర బొగ్గు గనుల మంత్రి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ది గాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి సందర్శించారు. అలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి, ప్రధాన అర్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభం మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు కిషన్‌రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతం ఈవో సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్, డా.విజయ్‌చందర్, డా.కళాప్రసాద్, కీర్తిరెడ్డి, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్‌రెడ్డి, ప్రొఫేసర్ సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్‌ల ధర్నా

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ ములుగు రోడ్డులోని వరంగల్ 2వ బ్రాంచ్ ఎల్ఐసి కార్యాలయంలో పెంచిన ప్రీమియం రేటులకు తగ్గించిన కమీషన్‌కు పెంచిన ఇన్సురెన్స్ ధరలకు వ్యతిరేకంగా ఈ రోజు ఏల్ఐసి ఏజెంట్లు మధ్యాహ్నం లంచ్ సమయంలో ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ప్రదర్శన చేసి నిర్ణయాలను వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి 1964 లియాఫి యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు పబ్బా రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐఆర్‌డిఏఐ నిర్ణయం ఏజెంట్లకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. తక్షణమే ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి అశోక్, రాజిరెడ్డి, రవీందర్‌రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, తిరుపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేష్, బిక్షపతి, రాజేందర్, రవిబాబు, శ్రవణ్, వెంకటేశ్వర్లతో పాటు సుమారు 100 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో సమావేశము

ప్రభాతవార్త- బాలసముద్రం:

నేడు తెలంగాణ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో రెండు గంటలకు ముస్లిం, మైనార్టీ హాల్ ములుగు రోడ్డు నందు సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన అన్ని రంగాల వాళ్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొనాలని, ఈ సమావేశ:లో ఉద్యమకారుల భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యమకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని గోధుమల కుమారస్వామి కోరారు.

# వెళ్లిరావమ్మా.. బతుకమ్మ

## సల్లంగా చూడమ్మ, గౌరమ్మ





**రుద్రంగి, ప్రభాతవార్త:** రుద్రంగ మండల కేంద్రంలో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఆడ బిడ్డలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి, పాటలకు పాదం కలిపారు. వెళ్లిరా బతుకమ్మ... మళ్లీ రావమ్మ... అంటూ మహిళలు పాటలు పాడగా, యువకులు కోలాటం ఆడుతూ సందడి చేశారు. ఎంగిలిపూలతో మొదలైన వేడుకలు సద్దులతో ముగిశాయి. సోమవారం రుద్రంగి అంతా పూల వనంగా మారిపోయింది. గ్రామానికి చెందిన కిష్టరావుపల్లె, తెనుగుపల్లెకు చెందిన ఆడ బిడ్డలు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఘాట్ వద్ద అంబరాన్నంటిన సంబురాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పూలతో పూజించే బతుకమ్మ సంబురాలు ఆనందోత్సవాల ప్రారంభంలో మధ్య వేడుకలు అంబరాన్నంటాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలో బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బతుకమ్మల కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫ్లడ్ లైట్ల వెలుతుర్ల మధ్య మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు. బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ... ఉయ్యాలో... తంగేడి పూలతో ఉయ్యాలో... చక్కంగా చేతిమి ఉయ్యాలో... ఒక్కొరికిచ్చిరి ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. లక్ష్మిదేవితో సమానంగా బతుకమ్మను కొలుస్తూ పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది వాయినాలను తయారు చేసి బతుకమ్మలకు నైవేద్యం పెడతారు. చివరి రోజున బతుకమ్మకు ఇష్టమైన పెసరపిండి లడ్డూలు, పాల లడ్డూలు, కొబ్బరి లడ్డూలు నైవేద్యంగా పెట్టి సమర్పిస్తారు. మహిళలు బతుకమ్మ ఆడి సద్దుల బతుకమ్మతో వీడ్కోలు పలికారు. అనంతరం విద్యుత్ వెలుగుల మధ్య బతుకమ్మను అచ్చాయకుంట నీటిలో నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున మహిళలు, యువతులు పాల్గొని సద్దుల బతుకమ్మ పిండి వంటలను పంచుకున్నారు. అలాగే ప్రధాన కూడళ్ల మధ్య అందంగా తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఆడి చివరకు బతుకమ్మ ఘాట్ వద్దకు కుటుంబాలతో సహా తరలి వచ్చి బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. మహిళలు బతుకమ్మలను తీసుకొని చెరువు వద్దకు చేరుకొని బతుకమ్మ ఆడుతూ సంబురాలను జరుపుకున్నారు. మాజీ ఎంపిపి గంగం స్వరూప రాణి మహేష్, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, మాజీ ఉప సర్పంచ్ బైర గంగ మల్లయ్య, మాజీ ఎంపిటిసిలు మంచె లావణ్య రాజేశం, చెప్యాల రవళి సంజీవ్, నాయకులు గడ్డం శ్రీనివాస్, చెలుకల తిరుపతి, దయ్యాల కమలాకర్, కేసి రెడ్డి నర్సారెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, గంగం మహేష్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.





## సూర్య వాహనంలపై స్వామి వారిపై ఊరేగింపు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** శ్రీశాల శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామి అలయంలో బ్రహోత్సవ సందర్భంగా సోమవారం ఉదయం 7గంటలకు నిత్య హోమము, బలిహరణం,నివేదిన,తీర్ధ ప్రసాద వితరణ నిర్వహించారు. ఉదయం 9గంటలకు సూర్య వాహనంపై శ్రీ స్వామి వారి ఊరేగింపు మాడవిధుల నిర్వహించారు.సాయంత్రం 5గంటలకు రంగనాయక తిరుప్పొలంపై శ్రీ స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు.రాత్రి 7గంటలనవ నిత్యహోం బలిహరణం, నివేదన, తీర్ధప్రసాద వితరణ, రాత్రి 8గంటలకు చంద్రవాహనంపై శ్రీ స్వామి వారిని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.

## సమస్యల పరిష్కారినికే ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** సమస్యల పరిష్కరినికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన అధికారులు క్షుణంగా పరిశీలించి తర్వాత వాటిని పరిష్కరించాలన్నారు.దరఖాస్తుల పరిష్కరంలో జ్యాపం వద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అర్డివో రమేష్, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతోనే మంచి ఉపాధి అవకాశాలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో యువతకు ఉపాధి శిక్షణ**


**- పాల్గొన్న కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో నైపుణ్యంతోనే మంచి ఉపాధి అవకాశాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు. రామగుండంలో ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఎల్‌అండ్‌టి, ఐసిఐసి వంటి ప్రముఖ సంస్థల సహకారంతో యువతకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో 150 మంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించి, ఉపాది కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు. రామగుండంలో ఉన్న ఎన్టీపీసీ, సింగరేణి, మెడికల్ కాలేజీ, ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ఆర్జీ 1 సిఎంఓఎఐ అధ్యక్షులు బి.మల్లేశం, ఎస్ఈడబ్ల్యూఎ అధ్యక్షుడు డి.అనిత లలిత్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ధరణి దరఖాస్తులపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధరణి దరఖాస్తులను తహశీల్దార్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధరణి దరఖాస్తులు, ఎల్‌ఆర్‌ఎస్ వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, మండలాలలో పెండింగ్ ధరణి దరఖాస్తుల సంఖ్య సింగల్ డిజిట్ దాటకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలాల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, త్వరితగతిన భూ క్రమబద్ధీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమ నాయక్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## బోనస్ రాని వారికి నేడు జమా

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని పార్క్, నర్సరీలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా యాజమాన్యం చెల్లించలేదని, కార్మికులు ఎఐటియుసి దృష్టికి తీసుకు రాగా, వెంటనే సోమవారం ఈ విషయమై సంబంధిత ఆర్జీ 1 అధికారులతో మాట్లాడటంతో అధికారులు వారికి సంబంధించి 5వేల బోనస్‌ను కాంట్రాక్టర్‌ల ఖాతాలో జమా చేయడం జరిగిందని, కాంట్రాక్టుకార్మికులకు మంగళవారం బ్యాంక్‌లలో ఈ బోనస్ డబ్బులు జమా చేయం జరుగుతుందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులు ఆబ్సెంట్ అయితే ఫైన్ వేయడం జరుగుతుందని, దానిని రద్దు చేయాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులు ఎఐటియుసి కృషిని గమనించాలని కోరారు.

